**Press Information Bureau**
**Govt. of India, Vijayawada**

| | |
|---|---|
| Name of the News Paper | Eenadu |
| Language | Telugu |
| Date | 13-08-2018 |
| Subject | Press Clippings of Special Digest on expectations from Prime Minister’s Independence Speech |



## జనధన్ ఖాతాదార్లకు నజరానా

- ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి పెంచే అవకాశం
- స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రకటించనున్న ప్రధాని

**దిల్లీ:** స్వాతంత్ర్య దినోత్సవం నాడు చేసే ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ సమ్మిళిత ఆర్థికాభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రకటనలు చేయనున్నారని అధికారవర్గాలు తెలిపాయి. 32 కోట్ల మంది జన్‌ధన్ బ్యాంకు ఖాతాదార్లకు మేలు కలిగించేలా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నాయి. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాలు ఉన్నవారు ఇంతవరకు రూ.5000 వరకు ఓవర్‌డ్రాఫ్టు (రుణం) పొందే వీలుండగా, ఆ పరిమితిని రూ.10 వేలకు పెంచే అవకాశం ఉంది. సూక్ష్మ బీమా పథకాన్ని కూడా ప్రకటించవచ్చని తెలిపాయి. రూపే కార్డు ఉన్నవారికి రూ.1 లక్ష వరకు ఉచిత ప్రమాద బీమా కల్పించవచ్చని పేర్కొన్నాయి. జన్‌ధన్ రెండో దశ ఆగస్టు 15తో పూర్తవుతుందని, మరిన్ని నూతన లక్ష్యాలతో దాన్ని ప్రక్షాళన చేసే అవకాశం ఉందని తెలిపాయి. అందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రకటనలు చేస్తారని వెల్లడించాయి. జన్‌ధన్‌ను 2014 ఆగస్టులో ప్రకటించగా 2015 ఆగస్టు 14నాటికి మొదటి దశ పూర్తయింది. మొదటి దశ కింద బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, రూపే డెబిట్ కార్డులు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

**పింఛను పరిమితి పెంపు:** 2015-16లో ప్రకటించిన అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) పరిమితిని పెంచే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం నెలకు రూ.5 వేల వరకు పింఛను ఇస్తుండగా, దాన్ని రూ.10 వేలకు పెంచే అవకాశం ఉంది. అసంఘటిత రంగంలోని వారు నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్‌పీఎస్)లో చేరి ఈ ప్రయోజనాలు పొందవచ్చు.

**Comment:**
*In I-Day speech, PM Modi may announce benefits for Jan Dhan account holders
*The overdraft facility under the Pradhan Mantri Jan Dhan Yojana (PMJDY) may be doubled from Rs 5,000 to Rs 10,000.

PIB-VIJAYAWADA

**Press Information Bureau**
**Govt. of India, Vijayawada**

| | |
|---|---|
| Name of the News Paper | Andhra Jyothi |
| Language | Telugu |
| Date | 13-08-2018 |
| Subject | Press Clippings of Special Digest on expectations from Prime Minister's Independence Speech |

**జన్‌ధన్ ఖాతాకు 10 వేల ఓవర్ డ్రాఫ్ట్**

న్యూఢిల్లీ, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టు సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ పలు కానుకలు ప్రకటించనున్నారు. 32 కోట్ల మంది జన్‌ధన్ బ్యాంకు ఖాతాదారులకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం రూ.5వేలు ఉండగా.. దానిని రూ.10 వేలకు పెంచనున్నారు. అంటే జన్‌ధన్ ఖాతాదారులు తమ ఖాతాలో ఒక్క పైసా లేకున్నా అత్యవసర సమయాల్లో బ్యాంకు నుంచి రూ.10 వేల వరకు తీసుకోవచ్చు. ఈ సౌకర్యం ప్రస్తుతం రూ.5 వేల వరకే ఉంది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన(పీఎంజేడీవై) పథకం రెండో దశ ఆగస్టు 15న ముగియనుంది. సూక్ష్మ బీమా పథకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి ప్రధాని మోదీ ప్రకటిస్తారని అధికారవర్గాలు తెలిపాయి. రూపే డెబిట్ కార్డుదారులకు ఉచిత ప్రమాద బీమాను లక్ష రూపాయల వరకు పెంచనున్నారు.

**Comment:**
*In I-Day speech, PM Modi may announce benefits for Jan Dhan account holders
*The overdraft facility under the Pradhan Mantri Jan Dhan Yojana (PMJDY) may be doubled from Rs 5,000 to Rs 10,000.

| **Press Information Bureau<br>Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Sakshi |
| Language | Telugu |
| Date | 13-08-2018 |
| Subject | Press Clippings of Special Digest on expectations from Prime Minister’s Independence Speech |

## జన్‌ధన్ ఖాతాలకు ఓవర్ డ్రాఫ్టు!

న్యూఢిల్లీ: జన్‌ధన్ ఖాతాదారులతోపాటు ఇతరులకు ఆర్థిక లబ్ధి కల్పించడం ద్వారా ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటును విస్తృతం చేసే పలు పథకాలను స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధానమంత్రి మోదీ ప్రకటించనున్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన(పీఎండీజేవై) కింద జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలున్న వారికి రూ.10వేల వరకు ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కల్పించనుంది. రూపే కార్డు దారులకు ఉచిత ప్రమాద బీమా మొత్తాన్ని ప్రస్తుతం ఉన్న రూ.లక్ష నుంచి మరింత పెంచనుంది. సూక్ష్మ బీమా పథకాన్ని కూడా తీసుకురానున్నారు. వీటితోపాటు అసంఘటిత రంగ కార్మికులకు మాత్రమే ఉద్దేశించిన అటల్ పెన్షన్ యోజన(ఏపీవై) పింఛను మొత్తాన్ని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచనున్నట్లు కూడా ప్రకటించవచ్చునని సమాచారం. ప్రభుత్వం 2014లో ప్రకటించిన పీఎండీజేవై కింద 32.25 కోట్ల ఖాతాలు ప్రారంభం కాగా రూ.80,674.25 కోట్లు జమ అయ్యాయి.

**Comment:**
* In I-Day speech, PM Modi may announce benefits for Jan Dhan account holders
*The overdraft facility under the Pradhan Mantri Jan Dhan Yojana (PMJDY) may be doubled from Rs 5,000 to Rs 10,000.

PIB-VIJAYAWADA